అనుమానం పెనుభూతమై..

- కట్టుకున్న భార్య, కుమార్తెను హత్య చేసి..
- రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్
- అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు
- కేసు దర్యాప్తు చేస్తున్న బోయిన్‌పల్లి పోలీసులు

హత్యకు గురైన స్వప్న, చిన్నారి నక్షత్ర

అనాథలుగా మారిన త్రివేణి, తనుశ్రీ

మారేడ్‌పల్లి, జూలై 21: కట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకున్న ఓ వ్యక్తి.. తన పదకొండు నెలల కుమార్తెతో పాటు భార్యను హత్య చేశాడు. ఆ తర్వాత తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన గణేశ్ (35), స్వప్న (30) దంపతులు. వీరికి ముగ్గురు సంతానం. వీరు త్రివేణి, తనుశ్రీ, నక్షత్ర (11 నెలలు) ఉన్నారు. జీవనోపాధి కోసం మహారాష్ట్ర నుంచి మూడేండ్ల కిందట వచ్చి ఈ కుటుంబం న్యూబోయిన్‌పల్లిలోని పెద్ద తోకట్ట ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని ఉంటున్నారు. గణేశ్ కూరగాయల ఆటో నడుపుతున్నాడు. కొంత కాలంగా భార్య స్వప్నపై గణేశ్ అనుమానం పెంచుకున్నాడు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి కూడా దంపతుల మధ్య గొడవ జరిగింది.

ఆదివారం తెల్లవారుజామున..

గణేశ్, అతడి భార్య, ముగ్గురు కుమార్తెలు శనివారం రాత్రి నిద్రపోయారు. ఆదివారం తెల్లవారుజామున గణేశ్ తన భార్య స్వప్న, 11 నెలల కుమార్తె నక్షత్రను తాడుతో గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం డయల్ 100కు కాల్ చేశాడు. 'నేను.. నా భార్య, కుమార్తెను హత్య చేశాను.. నేను కూడా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటున్నాను'.. అని ఆదివారం ఉదయం సమాచారమిచ్చాడు. వెంటనే అప్రమత్తమైన బోయిన్‌పల్లి పోలీసులు, ఏసీపీ గోపాలకృష్ణ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఉదయం ఇంటి లోనికి వెళ్లి చూడగా.. స్వప్న, చిన్నారి నక్షత్ర మృతి చెంది ఉన్నారు. పెద్ద కుమార్తె త్రివేణి నిద్రలేచి కూర్చొని ఉండగా.. రెండో కుమార్తె అప్పుడే నిద్రలోంచి మేల్కొంది. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందడంతో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. చిన్నారుల దీన స్థితిని చూసిన స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. క్షణికావేశంలో భార్య, భర్త, కుమార్తె మృతి చెందడంతో ఇద్దరు ఆడ పిల్లలు అనాథలయ్యారు. బోయిన్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడిన గణేశ్..

భార్య స్వప్న, కుమార్తె నక్షత్రను హత్య చేసిన అనంతరం ఉదయం 6 గంటల సమయంలో గణేశ్ సుచిత్ర సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి.. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నక్షత్ర తనకు పుట్టలేదంటూ భార్యపై అనుమానం పెంచుకున్న గణేశ్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

సైబరాబాద్‌లో చోరీ..

బెంగళూరులో జీరో ఎఫ్ఐఆర్

సిటీబ్యూరో, జూలై 21 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్‌లో జరిగిన చోరీ ఘటనపై బాధితుడు బెంగళూరులో ఫిర్యాదు చేయగా.. అక్కడి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ కేసును దర్యాప్తు నిమిత్తం తిరిగి సైబరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ చేయనున్నారు. వివరాలిలా ఉన్నాయి.. బెంగళూరుకు చెందిన ప్రకాశ్ ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 9న గచ్చిబౌలిలోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో జరిగిన సదస్సుకు హాజరయ్యాడు. అయితే, అతడి ల్యాప్‌టాప్, రూ.70 వేల నగదుతో కూడిన బ్యాగు చోరీకి గురయ్యింది. ఆ రోజు సదస్సు సాయంత్రం వరకు జరిగింది. బెంగళూరు వెళ్లేందుకు విమాన సమయం కూడా కావడంతో స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయలేకపోయాడు. బెంగళూర్‌లోని కూబన్ పార్కు పీఎస్‌లో తన బ్యాగ్ చోరీకి గురైనట్టు ఫిర్యాదు చేశాడు. అక్కడి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును తిరిగి సైబరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ చేస్తున్నారు. సైబరాబాద్‌కు బదిలీ అయిన తరువాత.. గచ్చిబౌలి పీఎస్‌లో కొత్తగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నారు.

బ్యాటరీ పరిశ్రమలో భారీ దోపిడీ

కత్తులతో బెదిరించి 50 లక్షల నగదు చోరీ

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 21: కాటేదాన్‌లోని ఓ బ్యాటరీ పరిశ్రమలో దొంగలు పడి రూ.50 లక్షల నగదును దోచుకుపోయారు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన మహేంద్రకుమార్ కొంతకాలంగా కాటేదాన్‌లో పాత బ్యాటరీ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే షాపులో ఇద్దరు కార్మికులు నరేశ్ కుమార్, కృష్ణను ఉంచి.. మహేంద్రకుమార్ ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు పరిశ్రమ గేటుకు ఉన్న షెడ్‌ను కట్‌చేసి, లోనికి ప్రవేశించారు. అందులో ఉన్న నరేశ్‌కుమార్, కృష్ణను కత్తులతో బెదిరించి షాపులోని అల్మారాలో దాచిన రూ.50 లక్షల నగదును తీసుకొని పారిపోయారు. అక్కడున్న ఇద్దరు కార్మికులు ఈ విషయాన్ని యజమాని మహేంద్రకుమార్‌కు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆయన పోలీసులకు సమాచారమిచ్చారు. రాజేంద్రనగర్ డీసీపీ, ఏసీపీ, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. కార్మికుల నుంచి వివరాలను సేకరించారు. అల్మారాలో నగదు ఉన్న విషయం తెలిసిన వారే ఈ దొంగతనం చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న సిటీ సీపీ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

మహంకాళి అమ్మవారికి కొత్తకోట పూజలు

సిటీబ్యూరో, జూలై 21 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ బందోబస్తును దగ్గరుండి సీపీ పర్యవేక్షించారు. సీపీ శ్రీనివాస్‌రెడ్డి, తన సతీమణితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయం, 1500 మంది పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖలతో కలిసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నట్లు సీపీ పేర్కొన్నారు. మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా షీ టీమ్స్‌ను రంగంలోకి దింపినట్లు చెప్పారు. జేబు దొంగతనాలు జరగకుండా క్రైమ్ టీమ్స్‌తో ప్రత్యేక నిఘా కొనసాగించినట్లు తెలిపారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఉన్నదన్నారు. ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీపీ వెంట నగర అదనపు పోలీస్ కమిషనర్లు విక్రమ్ సింగ్ మాన్, విశ్వప్రసాద్, నార్త్‌జోన్ డీసీపీ, టాస్క్‌ఫోర్స్ డీసీపీ తదితర అధికారులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం..

విద్యుత్ శాఖ జూనియర్ అసిస్టెంట్‌పై కేసు నమోదు

మన్సూరాబాద్, జూలై 21: విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి డబ్బులు కాజేసిన ఆ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసున్న ఉద్యోగిపై నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్‌కు చెందిన నాగులపాటి శ్రావణి ఉద్యోగ వేటలో ఉంది. మేడిపల్లి నివాసి బండారపు కిరణ్‌కుమార్ (33) భువనగిరిలోని టీఎస్ఎస్‌పీడీసీఎల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. శ్రావణి ప్రభుత్వ ఉద్యోగానికి వివిధ పోటీ పరీక్షలు రాస్తున్నది.కిరణ్‌కుమార్ ఆమెకు ఫ్యామిలీ ఫ్రెండ్. శ్రావణి ఉద్యోగ వేటలో ఉన్న విషయాన్ని కిరణ్‌కుమార్ తెలుసుకున్నాడు. విద్యుత్ శాఖలోనే జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించాడు. కొంత డబ్బు ఖర్చు అవుతుందని చెప్పాడు. దీంతో ఆమె నుంచి 2021 నుంచి జనవరి 2024 వరకు పలు దఫాలుగా రూ. 19.50 లక్షలు తీసుకున్నాడు. ఏండ్లు గడుస్తున్నా.. ఉద్యోగం రాలేదు. ఈ విషయంలో శ్రావణి పెద్ద సమక్షంలో పంచాయితీ పెట్టి కిరణ్‌కుమార్‌ను నిలదీసింది. కొన్ని రోజుల్లోనే అపాయింట్‌మెంట్ లెటర్ తీసుకొస్తానంటూ నమ్మించాడు. శ్రావణికి టీఎస్ఎస్‌పీడీసీఎల్‌లో ఉద్యోగం వచ్చినట్లు అపాయింటమెంట్ లెటర్ తీసుకొచ్చి ఇచ్చాడు. ఆ అపాయింట్‌మెంట్ లెటర్ నకిలీదని తేలింది. తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని శ్రావణి అడిగింది. మొదటి విడతగా రూ. 5 లక్షలు, రెండో విడతగా మిగతా మొత్తం డబ్బులు చెల్లిస్తానంటూ ఒప్పందం కుదుర్చుకున్నాడు. మొదటి విడత డబ్బులు ఇవ్వలేదు. డబ్బుల విషయంపై శ్రావణి ప్రశ్నించగా.. ఆమెను భయపెట్టాడు. దీంతో శ్రావణి నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి, మోసగించిన కిరణ్‌కుమార్‌పై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరింది. నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నాంపల్లి కోర్టుల సొసైటీ డైరెక్టర్‌గా రవీందర్‌రెడ్డి గెలుపు

నాంపల్లి/రంగారెడ్డి కోర్టులు, జూలై 21 (నమస్తే తెలంగాణ): న్యాయవాదుల పరస్పర సహకార సంస్థ డైరెక్టర్లకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో నాంపల్లి కోర్టు డైరెక్టర్‌గా సీనియర్ న్యాయవాది రవీందర్‌రెడ్డి, రంగారెడ్డి కోర్టుకు తోర్నాల గిరి, సిటీ సివిల్ కోర్టుకు సునీల్, సికింద్రాబాద్ కోర్టుకు జి.వి.ఎస్. రామయ్యనాయుడు విజయం సాధించారు. ఈ నలుగురి డైరెక్టర్ల ఎన్నికకు నాంపల్లి కోర్టుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపును పోలింగ్ అధికారుల సమక్షంలో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కోర్టుల నుంచి తోర్నాల గిరి ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు బార్ కౌన్సిల్ సభ్యులు కొండారెడ్డి, అనంతచారి, స్వామిగౌడ్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

'సెయింట్ ఆన్స్ స్కూల్'పై ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, జూలై 21 : పేట్ బషీరాబాద్ లోని సెయింట్ ఆన్స్ స్కూల్ యాజమాన్యంపై పేట్ బషీరాబాద్ పీఎస్‌లో అల్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.శ్యామ్‌బాబు ఫిర్యాదు చేశాడు. శనివారం స్కూల్‌లో పేరెంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో వచ్చారు. దీంతో స్కూల్ ముందు ఉన్న జాతీయ రహదారి-44కి ఆనుకొని సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, సమావేశానికి పెద్ద సంఖ్యలో పేరెంట్స్ రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురైనట్టు ఎస్ఐ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. వాహనదారుల నుంచి అనేక ఫిర్యాదులు అందినట్టు వివరించాడు. ఈ మేరకు సెయింట్ ఆన్స్ స్కూల్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ శ్యామ్‌బాబు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భక్తులే టార్గెట్.. 8 మంది దొంగల అరెస్ట్

కత్తులు, గంజాయి, హషీష్ ఆయిల్ స్వాధీనం

వెంగళరావునగర్, జూలై 21: బల్కంపేట రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం, రథోత్సవాల్లో భక్తులను దోచుకునేందుకు పథకం వేసిన 8 మంది దోపిడీ దొంగలను గుర్తించిన పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కథనం ప్రకారం.. ఈ నెల 9, 10వ తేదీల్లో జరిగిన బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం, రథోత్సవాల సందర్భంగా పోలీసులు బల్కంపేటతో పాటు పరిసర ప్రాంతాలపై నిఘా పెట్టారు. ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వేర్వేరు ప్రాంతాల్లో ఎనిమిదిని అనుమానితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మారణాయుధాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో నేరేడ్‌మెట్ వినాయకనగర్‌కు చెందిన కె.అర్జున్(20) వద్ద నుంచి 10 అంగుళాల పొడవైన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. బోయిన్‌పల్లి గౌతంనగర్‌కు చెందిన హరీశ్(24), బాలానగర్ రాజుకాలనీకి చెందిన కౌషిక్(21) కూడా పట్టుబడ్డారు. హరీశ్‌పై సనత్‌నగర్ పీఎస్ పరిధిలో ఒక కేసు, కౌషిక్‌పై బాలానగర్ పీఎస్ పరిధిలో ఏడు కేసులు ఉన్నాయి. వీరి నుంచి 20 అంగుళాల పొడవైన బ్లేడ్, రెండు ద్విచక్ర వాహనాలు, 10 గ్రాముల చొప్పున ఉన్న రెండు గంజాయి ప్యాకెట్లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కవాడిగూడకు చెందిన సాయి కుమార్(22)ను అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి 8 అంగుళాల కత్తిని స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు గంజాయి, హషీష్ ఆయిల్ కలిగి ఉన్న బండ్లగూడ జాగీర్‌కు చెందిన బక్కని అరుణ్(19), సనత్‌నగర్ శ్యామలకుంటకు చెందిన సయ్యద్ హమీద్(23), ఎస్ఆర్ నగర్ సమీపంలోని బీకే గూడ పార్క్ వద్ద నివసించే కె.ప్రసన్న(31), బోరబండ ఎన్ఆర్ఆర్. పురం సైట్-3కి చెందిన గడ్డ ప్రణయ్ (19) వద్ద నుంచి కూడా గంజాయి, హషీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంజాయి, మాదకద్రవ్యాల మత్తులో భక్తులకు కత్తులు చూపించి, బెదిరించి అమాయకులైన భక్తులను దోచుకోవాలనే పథకంతో బల్కంపేటకు వచ్చినట్లు దర్యాప్తులో తేలినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. గతేడాది బల్కంపేట కల్యాణోత్సవంలో జరిగిన నేరాలు, అవాంఛనీయ ఘటనల నేపథ్యంలో ఈ సారి పగడ్బందీగా నిఘా పెట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులను పట్టుకుని విచారించామని, వారి వద్ద నుంచి మారణాయుధాలు, మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను శనివారం అరెస్టు చేసి, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అశ్వరావుపేట సీఐ, సిబ్బందిని అరెస్టు చేయాలి

రవీంద్రభారతి, జూలై 21: అశ్వరావుపేట దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ మృతికి కారణమైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జితేందర్‌రెడ్డి, స్టేషన్ ఇతర సిబ్బందిని వెంటనే అరెస్టు చేయాలని, వారిని సర్వీస్ నుంచి తొలగించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీస్ శాఖలో దళిత అధికారులపై ఆధిపత్య కులాల అధికారులు కుల వివక్షత, వేధింపులకు పాల్పడుతున్నారని, ఇందులో భాగంగానే దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్‌ప దాడి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని రెడ్ల తెలంగాణగా మార్చిన సీఎం రేవంత్ రెడ్డికి దళిత బహుజనులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో దళితులకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఆ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి కొమ్ము కాస్తున్నారని, ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ చనిపోయి 21 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దోషులను కాపాడుతున్నదన్నారు. ఈ సమావేశంలో పలువురు దళిత నేతలు పాల్గొన్నారు.



సమాశంలో మాట్లాడుతున్న దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-325766-All

PLOT FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ.గజాల ప్లాట్, 20 మొక్కలతో, ఎర్రచందనం, మహాగని. ఫ్రీ మెయింటెనెన్స్, 10 సం॥లలో లక్షల ఆదాయం. Cont: 8500664291. NT-325889

★ వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★ Premium Residential Villa Plots for Sale Sadashivpet, Bhongiri, Meerkhanpet, Nandi Wanaparty. Call for more Details: 9553147826. NT-325756

★ అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★ క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★ బీబీనగర్ స్వర్ణగిరి టెంపుల్ దగ్గర ఫాంప్లాట్ 121, 242 గజాల ప్లాట్లు మరియు భువనగిరి, యాదగిరిగుట్టలో HMDA/DTCP ప్లాట్లు కలవు. Ph: 8639201611, 9849370812. NT-334247

★ కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

LAND FOR SALE

★ మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

FLAT FOR SALE

★ కమ్రియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

TO-LET

★ Large 2BHK Furnished Flat for Rent with Hot Water & AC in Santhosh Nagar Colony, Saidabad, Hyd. Contact: 7286081430. NT-326036

BUILDING & CONSTRUCTION

★ కేవలం 1,650/- లకే per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజినీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును... 9398162671. NT-326035

WANTED

★ Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

CHANGE OF NAME

★ I, Sravanthi Chowadhary M D/o, Marripudi Sadasiva Rao R/o W/o Nallani Balaji, Flat No.504, Sai Green Brindavanam, Pl No. 60, 61, 65, 66 Sai Keerthi Layout, Pragathi Nagar, Po: Nizampet, District: Medchal Malkajgiri, Telangana - 500090 have changed my name to Marripudi Sravanthi. NT-36435

★ I, SHAIK FAIZUDDIN S/o SHAIK MUSTAFA R/o H.no: 7-8-127, Goutham Nagar, Ferozguda, Balanagar, Hyd. passport bearing no. L9406242 hereby change my name FAIZUDDIN to SHAIK FAIZUDDIN and my father's name SHAIKH MUSTAFA to SHAIK MUSTAFA for All future Purposes NT-326204

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన పక్షాన... మన "నమస్తే తెలంగాణ" ఇన్‌హౌస్‌లో ఇవ్వబడును.

4 లైన్లకు రూ.400/- (5% GST కలుపు) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 5-4-82, 1వ & 2 వ ఫ్లోర్, కృష్ణవేణి రోడ్, నారాయణగూడ, హైదరాబాద్-29. Cell: 9848077857

అత్తాపూర్, పహాడీషరీఫ్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఆదిభట్ల, పెద్దంబర్పేట్ : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

Phoenix ARC ప్రైవేట్ లిమిటెడ్

నమోదిత కార్యాలయము : 3వ అంతస్తు, వాల్స్ టవర్స్, 139/140/బి/1, క్రాసింగ్ ఆఫ్ సహర్ రోడ్ మరియు వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, వైల్ పార్లే ఈస్ట్, ముంబాయి-400057. టెలిఫోన్ : 022-68492450, ఫ్యాక్స్ : 022-6741 2313, CIN: U67190MH2007PTC168303, వెబ్‌సైట్ : www.phoenixarc.co.in

ఆన్‌లైన్‌లో ఆస్తుల ఇ-వేలం అమ్మకం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సంక్షిప్తంగా SARFAESI యాక్ట్‌గా రిఫర్ చేయబడును) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సంక్షిప్తంగా రూల్స్‌గా రిఫర్ చేయబడును) క్రింద సంక్రమించిన అధికారాల వినియోగించుకుంటూ మరియు సెక్యూర్డ్ రుణాలు రాబట్టుకొనుటకు సదరు SARFAESI చట్టం మరియు రూల్స్ క్రింద అభీకృత అధికారిగా దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనతకు అనుగుణంగా, అభీకృత అధికారి వేలం అమ్మకం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుటకు నిర్ణయించారు. https://www.bankeauctions.com వెబ్‌సైటు ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 8 & 9తో చదువబడు SARFAESI చట్టం యొక్క ప్రొవిజనుల ప్రకారముగా దిగువ వివరించిన నిబంధనల ప్రకారముగా బకాయిలు మరియు తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయములు మొ॥వి రాబట్టుటకు **"ఆ